తెలంగాణ అస్తిత్వానికి
ప్రతీక బతుకమ్మ
బతుకమ్మతో తెలంగాణ ఔన్నత్యం విశ్వవ్యాప్తం
ఆడబిడ్డలకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు
› 2

మన రాష్ట్రం మన పత్రిక
# నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

• నాసా సైకి ఆస్టరాయిడ్ మిషన్ సక్సెస్
• పూరీ జగన్నాథ ఆలయంలో డ్రెస్‌కోడ్
• యూపీలో బస్సు సౌకర్యంలేని 4వేల గ్రామాలు!
• మహారాష్ట్రలో కిడ్నీలు అమ్మి అప్పు తీరుస్తున్న రైతు
• పీఎం ఆవాస్ యోజనతో అప్పుల పాలు!
-లోపలి పేజీల్లో..

శనివారం SATURDAY 14.10.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 10+8+16/12 Pages: 10+8+16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 110 ‖ వెల (Price) రూ.6.50

బతుకమ్మ శుభాకాంక్షలు

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

# ప్రలోభాలపై ప్రత్యేక నిఘా

వాటి వెనుక ఎవరు ఉన్నారో గుర్తించడంపై దృష్టి.. 35 సమస్యాత్మక నియోజకవర్గాల గుర్తింపు

50 వేలకు మించి నగదు తీసుకెళ్తే పత్రాలు కావాలి.. ఎన్నికల నిర్వహణకు 65 వేల బలగాలు

ఈవీఎం తరలించే ప్రతివాహనానికీ జీపీఎస్ ట్రాకర్... పోలింగ్ రోజున ప్రతి ఒక్కరూ ఓటేయాలి

సోషల్ మీడియాలో ప్రచారం ఎన్నికల ఖర్చులోకే.. సోషల్ మీడియాలో హద్దు దాటితే చర్యలు

'నమస్తే తెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ › 6







మీడియా సమావేశంలో ఉద్వేగంగా మాట్లాడుతున్న పొన్నాల లక్ష్మయ్య (ఇన్‌సెట్ రాజీనామా లేఖ)

## కాంగ్రెస్ బీసీల ద్రోహి

పార్టీలో టికెట్లు అమ్ముకుంటున్నారు

పొన్నాల ధ్వజం.. కాంగ్రెస్‌కు రాజీనామా

హస్తం పార్టీలో ఇప్పుడంతా వ్యక్తిస్వామ్యమే

పెత్తందార్ల పడగ నీడలో బీసీలకు మనుగడ లేదు

- నాలుగుసార్లు గెలిచి, మంత్రి పదవి చేపట్టిన నాకే ఇప్పుడు పార్టీలో సరైన గౌరవం లేదు
- నాతో చాలా అవమానకరంగా ప్రవర్తించారు
- అవహేళన చేస్తున్నా అధిష్ఠానం పట్టించుకోలే
- పార్టీ తీరు నన్ను తీవ్రంగా కలిచివేసింది
- కాంగ్రెస్ పార్టీ కథ కంచికి చేరిపోయింది
- నడమంత్రపు నాయకత్వం నట్టేట ముంచింది
- టీపీసీసీ మాజీ చీఫ్ పొన్నాల భావోద్వేగం
- విలేకరుల సమావేశంలో విలపించిన లక్ష్మయ్య

› 7

## మా మ్యానిఫెస్టో సకల జన సంక్షేమం

ముఖ్యమంత్రి కేసీఆర్ 100 సభల్లో పాల్గొంటారు



- వ్యవసాయానికే అత్యంత ప్రాధాన్యం
- మహిళా సాధికారతకు ప్రత్యేక కార్యాచరణ
- ఈ నెల 15న ప్రజల ముందుకు మ్యానిఫెస్టో
- 55 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కన్నీళ్లే
- హామీలను ఆ పార్టీ ఎప్పుడూ నిలబెట్టుకోలే
- డబ్బులుంటే హస్తం పార్టీలో టికెట్ పక్కా
- డబ్బు వెదజల్లి ప్రజల్ని కొనాలని చూస్తున్నది
- ఇప్పటికే కర్ణాటక నుంచి కొడంగల్‌కు 8 కోట్లు
- 40 చోట్ల అభ్యర్థుల్లేని పార్టీ 70 చోట్ల గెలుస్తదా?
- ఇది తెలంగాణ గల్లీకి, ఢిల్లీ అహంకారానికి, గుజరాతీ దౌర్జన్యానికి మధ్య జరిగే పోరాటం
- ప్రతి ఓటరు ఆడపిల్ల తండ్రిలా ఆలోచించాలి
- మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి కేటీఆర్

పొన్నాల పార్టీలోకి వస్తానంటే నేనే వెళ్లి ఆహ్వానిస్తా

ఇప్పటికే పెన్షన్‌దారుల మనసుల్లో సీఎం కేసీఆర్ చెరగని ముద్ర వేశారు. ఇదే సంక్షేమాన్ని కొనసాగిస్తాం. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నాం. మ్యానిఫెస్టోకు తుదిరూపును ఇచ్చేందుకు శని, ఆదివారాల్లో సమావేశాలున్నాయి. ఈ నెల 15న మ్యానిఫెస్టోను ప్రజల ముందు ఉంచుతాం. - మంత్రి కేటీఆర్ › 4




## డీఎస్సీ వాయిదా



ఎన్నికల నేపథ్యంలో నిర్ణయం

పాఠశాల విద్యాశాఖ వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో టీచర్ ఉద్యోగాల నియామక పరీక్ష (డీఎస్సీ) వాయిదా పడింది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన తెలిపారు. మొత్తం 5,089 టీచర్ల ఉద్యోగాల భర్తీకి నవంబర్ 20 నుంచి 30 వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేశారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతుండగా, అక్టోబర్ 21 వరకు గడువు ఉన్నది. నోటిఫికేషన్ ప్రకారమే డీఎస్సీ పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని గతంలోనే విద్యాశాఖ ప్రకటించింది. అయితే, ఇదే సమయంలో ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ వెలువడింది. నవంబర్ 30న పోలింగ్ రోజే.. డీఎస్సీ పరీక్ష జరగాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయడం తప్పనిసరైంది. ఇప్పటికే గ్రూప్-2 పరీక్షను కూడా వాయిదా వేసిన విషయం తెలిసిందే.



## హైదరాబాద్ సీపీగా సందీప్ శాండిల్య

21 మంది ఐఏఎస్, ఐపీఎస్‌లకు పోస్టింగులు

8 మంది ఐఏఎస్‌లు, 13 మంది ఐపీఎస్‌ల బదిలీ

సీఎస్ ఆదేశాలతో బాధ్యతలు స్వీకరించిన అధికారులు

› 7

## ఫీల్డ్ వర్క్ ఆపేయండి

కాగ్ అధికారులకు మౌఖిక ఆదేశాలు

రాతపూర్వక ఉత్తర్వులు ఇవ్వాల్సిందే

కేంద్రానికి తేల్చిచెప్పిన అధికారులు

› 8

## భగ్గుమన్న బంగారం

ప్రపంచ మార్కెట్లో గంటలో 60 డాలర్లు జంప్

› బిజినెస్ పేజీలో



శుక్రవారం గాజా సరిహద్దు వైపు వెళ్తున్న ఇజ్రాయెల్ యుద్ధ ట్యాంకులు

# గాజా ఆక్రమణ!

ఇజ్రాయెల్ సైన్యం గ్రౌండ్ ఆపరేషన్

గాజాలోకి అడుగుపెట్టిన బలగాలు

హమాస్ మిలిటెంట్ల ఏరివేత, బందీల ఆచూకీ కోసం ఆపరేషన్

24 గంటల్లో ఉత్తర గాజాను వీడాలని పౌరులకు ఆదేశాలు

గాజాపై దాడులు కొనసాగిస్తే యుద్ధం విస్తరిస్తుంది: ఇరాన్

› 8



ఇజ్రాయెల్, గాజా యుద్ధంలో గాయపడ్డ పసిపాప

ఇజ్రాయెల్, హమాస్ గ్రూపు మధ్య పోరు రోజురోజుకు మరింత తీవ్రమవుతున్నది. హమాస్ మిలిటెంట్లను సమూలంగా మట్టుపెట్టేందుకు ఇజ్రాయెల్ సిద్ధమైంది. గ్రౌండ్ ఆపరేషన్‌తో గాజా భూభాగంలోకి వెళ్లి హమాస్ మిలిటెంట్లను పూర్తిగా ఏరివేసే చర్యలకు ఉపక్రమించింది. శుక్రవారం గాజా భూభాగంలో పలు చోట్ల తమ బలగాలు దాడులు చేసినట్టు సైన్యం ప్రకటించింది. అంతకుముందు గాజా ప్రజలకు ఇజ్రాయెల్ హెచ్చరికలు చేసింది. 24 గంటల్లోగా ఉత్తర గాజాను వీడి వెళ్లాలని ఆదేశాలు జారీచేసింది.

ఉత్తర గాజాలో అక్కడ పౌరుల మధ్య ఉంటూ కార్యకలాపాలను నడుపుతున్న హమాస్ మిలిటెంట్లను ఒక్కొక్కరిగా అంతమొందించే చర్యలో భాగంగా ఈ ఆదేశాలు వెలువడినట్టు పలు మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే ఒక్కసారిగా ఇంత పెద్ద సంఖ్యలో జనాభాను వారు ఉంటున్న ప్రాంతాన్ని వీడాలని ఆదేశాలు ఇవ్వడంపై ఐక్యరాజ్య సమితి అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ పరిణామాలు మానవతా సంక్షోభాన్ని సృష్టిస్తాయని అభిప్రాయపడింది. ఇజ్రాయెల్ అటువంటి ఆదేశాలను వెనక్కు తీసుకోవాలని ఐరాస అధికార ప్రతినిధి స్టెఫాన్ డుజారిన్ అన్నారు. గాజాపై దాడులు కొనసాగిస్తే యుద్ధం మరింతగా విస్తరిస్తుందని ఇరాన్ కీలక వ్యాఖ్యలు చేసింది.

